పండుగ వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవం

● కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ, ఆగస్టు 8: ఈ నెల 15వ తేదీన స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమంపై అతిథి సందేశానికి సంబంధించిన నోట్స్‌ను ఈ నెల 12లోగా సీపీఓకు అందచేయాలన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో అన్ని వసతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌ను, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని డీపీఆర్వో, డీఈఓలను ఆదేశించారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌వోను, విద్యుత్ సౌకర్యం కల్పించాలని ట్రాన్స్‌కో ఎస్ఈని, శకటాలను రూపొందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎస్పీ శరత్ చంద్రపవార్, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, పూర్ణచంద్ర ఉన్నారు.

భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలి

● ఎమ్మెల్యే బీఎల్ఆర్

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, ఆగస్టు 8: భూగర్భ జలాలు పెంచేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చింతలపాలెం గ్రామం లో గురువారం అధికారులు, సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. ఇంకుడు గుంతలు తవ్వారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిశర్మ, నాయకులు పాల్గొన్నారు.

లిఫ్ట్ పనులు పరిశీలన

అడవిదేవులపల్లి : మండలంలోని చిట్యాల గ్రామ శివారులో నిర్మిస్తున్న దున్నపోతులగండి లిఫ్ట్ పనులను ఎమ్మెల్యే బీఎల్ఆర్ గురువారం పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, నాయకులు ఉన్నారు.

మహిళా సంఘాల డబ్బు స్వాహా

● ఖాతాల్లో జమ చేసిన డబ్బులను కాజేసిన ఎస్‌బీఐ సీఎస్‌పీ నిర్వాహకుడు

చిట్యాల, ఆగస్టు 8 : సమభావన సంఘాల మహిళల డబ్బులను ఎస్‌బీఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ (సీఎస్‌పీ) నిర్వాహకుడు కాజేసిన ఘటన చిట్యాలలో గురువారం వెలుగు చూసింది. చిట్యాల ఎస్‌బీఐ సమీపంలో చౌటుప్పల్‌కు చెందిన ఐతగోని వెంకటేశ్ ఎస్‌బీఐ సీఎస్‌పీను నిర్వహిస్తున్నాడు. పొదుపు సంఘాల బాధ్యులు తమ సంఘాలకు చెందిన డబ్బులను లోన్ ఖాతాల్లో జమ చేయమని చెప్పి సెంటర్ నిర్వాహకుడికి ఇవ్వగా అతను వారికి డుప్లికేట్ రసీదు ఇచ్చి సదరు డబ్బులను ఖాతాల్లో జమ చేయకుండా వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నాడు. ఇలా సంవత్సర కాలంగా రూ.30 లక్షల వరకు సొంతానికి వాడుకున్నట్లు తెలిసింది. ఈ విషయం వారం క్రితమే బ్యాంకు, ఐకేపీ అధికారులకు తెలిసినప్పటికీ వారు విషయాన్ని గోప్యంగా ఉంచి నిర్వాహకుడి నుంచి డబ్బులు రికవరీ చేస్తున్నారు. ఇటీవల ఓ సంఘానికి చెందిన సభ్యులు తమకు లోను కావాలని బ్యాంక్‌కు వెళ్లగా గతంలో తీసుకున్న లోను చెల్లించలేదని బ్యాంకు అధికారులు వారికి చెప్పారు. అయితే తాము క్రమం తప్పకుండా సీఎస్‌పీలో డబ్బులు చెల్లిస్తున్నట్లు బ్యాంక్ అధికారులకు తెలిపింది. దాంతో అప్రమత్తమైన ఐకేపీ, బ్యాంక్ అధికారులు సీఎస్‌పీ నిర్వాహకుడిని విచారించగా పిట్టంపల్లి, పెద్దకాపర్తి, ఆనుగూడెం గ్రామాల్లోని 35 సంఘాలకు సంబంధించిన సుమారు రూ.30 లక్షలు తాను వాడుకున్నట్లు అతను ఒప్పుకున్నాడు. దాంతో బ్యాంకు అధికారులు అతడి వద్ద నుంచి కొంత నగదును రికవరీ చేసినట్లు తెలిసింది. అయితే ఎంత మొత్తం రికవరీ చేశారో అధికారులు తెలుపలేదు.

సంఘాల డబ్బులకు ఢోకా లేదు : ఏపీఎం

మహిళా సంఘాల సభ్యులు చెల్లించిన డబ్బులకు రసీదులు ఉంటే చాలని, ఆ డబ్బులకు ఢోకా లేదని ఐకేపీ ఏపీఎం పద్మ తెలిపారు. ఇప్పటి వరకు దుర్వినియోగం అయినట్లు గుర్తించిన డబ్బులను ఆయా సంఘాల ఖాతాల్లో జమ చేస్తున్నామని, ఇంకా ఎవరి డబ్బులైనా దుర్వినియోగం అయినట్లు ఆధారాలతో చూపిస్తే వాటికి సంబంధిత బ్యాంకు బాధ్యత వహిస్తుందని ఆమె వివరించారు.

బుద్ధదేవ్‌కు సీపీఎం నాయకుల నివాళి

బుద్ధదేవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు

రామగిరి, ఆగస్టు 8: పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, సీపీఎం పొలిట్‌బ్యూరో మాజీ సభ్యుడు బుద్ధదేవ్ భట్టాచార్య(80) మృతికి సీపీఎం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. నల్లగొండలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో బుద్ధదేవ్ చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి ముద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధదేవ్ ఆశయ సాధనకు పార్టీ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2004లో జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో నిర్వహించిన సమరభేరి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైనట్లు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, అనంతుల శంకరయ్య, పి.నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పామనగండ్ల అచ్చాలు, కుంభం కృష్ణరెడ్డి, పుష్పలత పాల్గొన్నారు.

నోముల గ్రామవాసికి ఓయూ డాక్టరేట్

గోళ్ల వెంకన్న

నకిరేకల్, ఆగస్టు 8 : మండలంలోని నోముల గ్రామానికి చెందిన గోళ్ల వెంకన్న ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. ఓయూ వృక్షశాస్త్రం విభాగానికి చెందిన డాక్టర్ బోగారపు రజని పర్యవేక్షణలో 'ఎఫెక్ట్ ఆఫ్ వేరియస్ బయోఫర్టిలైజర్స్ ఇన్ కంపారిజన్ విత్ పర్పుల్ నాన్ సల్ఫర్ బాక్టీరియల్, బయోమాస్ ఆన్ ది గ్రోత్ అండ్ ఈల్డ్ ఆఫ్ గ్రౌండ్ నట్' అంశంపై చేసిన పరిశోధనకు యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ ప్రకటించింది. వెంకన్నవికారాబాద్ జిల్లా మర్పల్లి మోడల్ స్కూల్‌లో పీజీటీగా పని చేస్తున్నాడు.

మట్టి రోడ్డు పనులకు శంకుస్థాపన

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి, ఆగస్టు 8 : మండలంలోని అమ్మనబోలు గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్వహించనున్న మట్టి రోడ్డు పనులను గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు బావుల వద్దకు వెళ్లేందుకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మట్టి రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, కొంపెల్లి సైదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయం డీఏఓగా సాదత్

మిర్యాలగూడ, ఆగస్టు 8: మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయ డీఏఓగా మహ్మద్ సాదత్ గురువారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ వక్ఫ్‌బోర్డులో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న సాదత్ బదిలీపై మిర్యాలగూడకు వచ్చారు. మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు గురువారం ఆయన జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. గతంలో డీఏఓగా పనిచేసిన కె.జ్యోతి జూన్‌లో ఉద్యోగ విరమణ పొందారు.

కోర్టు విధుల బహిష్కరణ

ధర్నా చేస్తున్న న్యాయవాదులు

చందంపేట(దేవరకొండ), ఆగస్టు 8 : జనగాంలో న్యాయవాదులు అమృతరావు దంపతులపై పోలీసుల దాడిని ఖండిస్తూ గురువారం దేవరకొండలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

● ఎస్పీ శరత్‌చంద్రపవార్

ఎస్పీ కార్యాలయంలో మొక్క నాటుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి, ఆగస్టు 8 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సూచించారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావి తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములునాయక్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఎస్‌బీ సీఐ రాఘవరావు, ఆర్ఐలు నూరప్పనాయుడు, నరేశ్ పాల్గొన్నారు.

వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో..

నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో పచ్చదనం పెంచడంతో పాటు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ శంకర్, సందీప్, సురేశ్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ రాగితీగ దొంగిలిస్తున్న ముఠా అరెస్ట్

● రూ.9లక్షలు, కారు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం

● వివరాలు వెల్లడించిన ఎస్పీ శరత్‌చంద్రపవార్

నీలగిరి, ఆగస్టు 8 : వ్యవసాయ పొలాల వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని కాపర్ కాయిల్స్, ఆయిల్‌ను చోరీ చేస్తున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. బుధవారం రాత్రి వాడపల్లి ఎస్ఐ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నర్సాపురం రోడ్‌లోని రైల్వేట్రాక్ వద్ద కొంత మంది వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడడంతో అదుపులోకి తీసుకొని విచారించగా వారు నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా మాచవరంలోని సింగరాయపాలెం తండాకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన జటావత్ వలీనాయక్, ఇమాయ్ నాయక్, మౌలానా నాయక్ బతుకు దెరువు కోసం హైదరాబాద్‌లోని సింగరేణి కాలనీకి వలసవెళ్లారు. అక్కడ నల్లగొండ జిల్లా చందపేట మండలం యల్మలమందకు చెందిన కేతావత్ సునీల్, పిడుగురాళ్లకు చెందిన మెగావత్ రంగాతో వారికి పరిచయం ఏర్పడింది. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో వారంతా ముఠాగా ఏర్పడి కొంత కాలంగా పంటపొలాలు, కంపెనీల వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్సఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని కాపర్ కాయిల్స్, ఆయిల్‌ను ఎత్తుకెళ్లి హైదరాబాద్‌లో పాత ఇనుప దుకాణం నిర్వహించే ముడావత్ సుజాత, నరేశ్‌కు విక్రయిస్తున్నారు. కొంత కాలంగా జిల్లాలో 34 దొంగతనాలకు పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.9లక్షల నగదు, కారు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబర్చిన మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు, మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు, టాస్క్‌ఫోర్స్ సీఐ రమేశ్‌బాబు, వాడపల్లి ఎస్ఐ రవి, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మహేందర్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

● డీఎస్పీ శివరామ్‌రెడ్డి

మాట్లాడుతున్న డీఎస్పీ శివరామ్‌రెడ్డి

రామగిరి, ఆగస్టు 8: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నల్లగొండ డీఎస్పీ శివరామ్‌రెడ్డి సూచించారు. నల్లగొండలోని కాకతీయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు 'మాదక ద్రవ్యాల'పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత, విద్యార్థులు జీవిత లక్ష్యంపై దృష్టిపెట్టి ఇష్టంతో చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. డ్రగ్స్ తీసుకున్నా, తీసుకునే వారి వెంట తిరిగినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, ఎన్ఎస్ఎస్ పీఓ సైదిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో దళితులకు బడ్జెట్ కేటాయించాలి

● కేవీపీఎస్, ప్రజాసంఘాల నిరసన

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల ప్రతినిధులు

నల్లగొండ రూరల్, ఆగస్టు 8: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో దళితుల జనాభా ప్రాతిపదికన వారి అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. గురువారం కేవీపీఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ఎదుట అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో దళిత సమాజాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, నాయకులు మానుపాటి భిక్షమయ్య, కట్టెల శివ, పరషురాములు, తోట నరసింహ, గాదె నరసింహ, శివ కుమార్, బొల్లు రవీందర్ , వెంకులు పాల్గొన్నారు.

ఉదయ సముద్రం నుంచి కాల్వలకు నీటి విడుదల

డీ-39 ,40 కాల్వలకు నీటిని విడుదల చేస్తున్న ఇరిగేషన్ డీఈ అంజనేయస్వామి

నల్లగొండ రూరల్, ఆగస్టు 8: పానగల్ ఉదయ సముద్రం నుంచి చందనపల్లిలోని డీ-39,40 కాల్వలకు గురువారం ఇరిగేషన్ డీఈ ఆంజనేయస్వామి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా కాల్వల పరిధిలోని చెరువులను నింపుతున్నట్లు చెప్పారు. రైతులు నీటి వృథా చేయవద్దన్నారు. చివరి భూముల వరకు సాగు నీరు అందించేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ హలీం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, నాయకులు షబ్బీర్ బాబా, మహ్మద్, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

● మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 8: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన రైతుందరికీ రుణమాఫీ చేయాలని, రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. నాగార్జునసాగర్‌పై ఉన్న ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే చేపట్టి రైతాంగానికి న్యాయం చేయాలన్నారు. అనంతరం బుద్ధదేవ్ మృతికి సంతాపం ప్రకటించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, మల్లు గౌతంరెడ్డి, టి.రామ్మూర్తి, బి.పాండు, కృపాకర్‌రెడ్డి, కోటి రెడ్డి, వినోద్‌నాయక్, రమేశ్ పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి : ఏసీడీపీఓ సరళ

కొండమల్లేపల్లి, ఆగస్టు 8 : తల్లిపాలతో బిడ్డల్లో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని ఏసీడీపీఓ సరళ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ అన్నారు. గురువారం మండలంలోని చింతకుంట్ల గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యత, గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు బరువులు, ఎత్తు కొలిచి పిల్లల స్థితిగతులను తల్లిదండ్రులకు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు భారతమ్మ, అంజలి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల డీపీఆర్‌పై నేడు నల్లగొండలో సదస్సు

● సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

రామగిరి, ఆగస్టు 8: డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించాలని, ప్రభుత్వం వెంటనే పనులు చేపట్టాలని కోరుతూ ఈ నెల 9న నల్లగొండలో సదస్సు నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల పరిధిలోని సుమారు 3.41 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించారని, దాని కింద ఉన్న సింగరాజుపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, కిష్టరాంపల్లి, శివన్నగూడెం రిజర్వాయర్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. సదస్సులో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, పలువురు నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

13న హైదరాబాద్‌లో మాదిగల విజయ దండోరా

● మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేశ్‌మాదిగ

గాదె రమేశ్

నల్లగొండ రూరల్, ఆగస్టు 8 : ఎస్సీ వర్గీకరణ సాధించి ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న సామాజిక ఉద్యమ నేత కృష్ణమాదిగకు స్వాగతం పలికేందుకు ఈ నెల 13న మాదిగల విజయ దండోరా నిర్వహిస్తున్నట్లు మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేశ్ మాదిగ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 ఏండ్లుగా దండోరా ఉద్యమం నిర్వహించి మాదిగల చిరకాల స్వప్నమైన వర్గీకరణను కృష్ణ మాదిగ సాధిచారని పేర్కొన్నారు. అందుకే మునుపెన్నడూ లేని విధంగా ఆయనకు స్వాగతం పలుకాలని ఆయన కోరారు. అందుకోసం మాదిగలందరూ హైదరాబాద్‌కు తరలిరావాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రానికి చెందిన మాదిగ జర్నలిస్టులంతా తమ కుటుంబ సభ్యులతో సహా హైదరాబాద్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు.

విహార యాత్రలకు ఆర్టీసీ బస్ బుకింగ్‌లో 10 శాతం రాయితీ

నల్లగొండ రూరల్, ఆగస్టు 8: శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఈ నెల 5 నుంచి వచ్చే నెల 3 వరకు శుభకార్యాలకు, విహారయాత్రలకు ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకున్న వారికి 10 శాతం రాయితీ అందిస్తున్నట్లు నల్లగొండ డిపో మేనేజర్ ఎం.శ్రీనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సురక్షిత ప్రయాణం సాగించాలని కోరారు.

12న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు : డీఈఓ

రామగిరి, ఆగస్టు 8: మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈ నెల 12న మండలాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఉపన్యాసం, పాటలుచ, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని డీఈఓ భిక్షపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో విజేతలకు ఈ నెల 14న నల్లగొండ డైట్‌లో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయి విజేతలకు ఈ నెల 15న కలెక్టర్ నారాయరెడ్డి చేతులమీదుగా బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతిని, సెల్ 9848578845 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

గ్రామ దేవతలకు బోనాలు

నార్కట్‌పల్లి, ఆగస్టు 8 : నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి వద్ద గురువారం పట్టణ ప్రజలు గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు జెర్రిపోతుల భరత్, వేముల నర్సింహ, యానాల రాంరెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఇడుకుల్ల సంపత్, గోలుసుల చందు, జిల్లా మహేశ్, చిన్న, అనిల్, రాములు, గోపాల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

● ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నరసింహారెడ్డి

కొండమల్లేపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న నరసింహారెడ్డి

కొండమల్లేపల్లి/మాల్, ఆగస్టు 8 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నరసింహారెడ్డి ఆదేశించారు. గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను, చింతపల్లి మండలంలోని కురంపల్లి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల పనులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్య బోధన మెరుగు పర్చుకోవాలని సూచించారు. ఆయన వెంట జాయింట్ డైరెక్టర్ బి. వెంకటనరసింహారెడ్డి, ఆర్‌జేడీ విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, హెచ్ఎం రమావత్ నాగేశ్వర్‌రావు, దాత దూదిపాల శ్రీధర్‌రెడ్డి, కేజీబీవీ ఎస్ఓ వాసవి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రహీమున్నీసా బేగం, సీఆర్పీలు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే అంటువ్యాధుల నిర్మూలన

● అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

హాలియా, ఆగస్టు 8 : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారానే సీజనల్, అంటువ్యాధులను అరికట్టవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర అన్నారు. స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం హాలియాలోని బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ మునవ్వర్ అలీ, మెనేజర్ అబ్దుల్ రషీద్, అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలి

● డీఎంహెచ్ఓ శ్రీనివాస్


వేములపల్లి పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ

మిర్యాలగూడ, ఆగస్టు 8: ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ శ్రీదేవి వైద్యాధికారులను సూచించారు. గురువారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని సందర్శించి రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సిజేరియన్ వల్ల కలిగే నష్టాలను గర్భిణులకు వివరించి సాధారణ కాన్పులు జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌సమరడ్, డీటీసీఓ డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్ఓలు గీతావాణి, కేస రవి, వేణుగోపాల్‌రెడ్డి, గైనకాలజిస్ట్ వహీదా, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ